క్లుప్తంగా

దివ్యాంగులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న స్వర్ణలత

మధిర: మధిర పట్టణంలో ఉన్న మదర్ థెరిస్సా మానసిక వికలాంగుల సేవాసదనంలో దివ్యాంగులకు ఆదివారం అన్నదానం చేశారు. ఎన్టీఆర్ జిల్లా అల్లూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అక్కల శివారెడ్డి, లక్ష్మి దంపతుల కుమారుడు అక్కల తరుణ్ రాఘవ్ రెడ్డి లండన్‌లో ఎమ్మెస్ చదువుకుంటూ పార్ట్ టైం జాబ్ చేస్తూ మొదటి నెల వేతనంలో కొంత మొత్తాన్ని అన్నదాన వితరణకు కేటాయించారు. ఈ సందర్భంగా సేవాసదనం నిర్వాహకురాలు నల్లపు స్వర్ణలత మాట్లాడుతూ.. విదేశంలో చదువుకుంటూ పార్ట్ టైం ఆదాయంలో కొంత నగదును సేవా కార్యక్రమానికి వినియోగించడం అభినందనీయమన్నారు. విద్యార్థి దశ నుంచే సేవా కార్యక్రమాన్ని అలవర్చుకున్న తరుణ్ రాఘవరెడ్డికి, వారి కుటుంబానికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నేత్రదానం



నేత్రాలను సేకరిస్తున్న టెక్నీషియన్ ప్రవీణ్ నాయక్, క్లబ్ బాధ్యులు

పెనుబల్లి: పెనుబల్లికి చెందిన గోదా రత్నం అనారోగ్యంతో ఆదివారం మృతి చెందడంతో సప్తపది లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో గోదా రత్నం నేత్రాలను ఖమ్మం నేత్ర నిధికి అందజేసినట్లు క్లబ్ అధ్యక్షులు నాళ్ల జయరాం తెలిపారు. నేత్రదానం ఆవశ్యకతను గోదా రత్నం కుటుంబ సభ్యులకు సప్తపది లయన్స్ క్లబ్ సభ్యులు వివరించి, వారిని ఒప్పించారు. దీంతో గోదా రత్నం నేత్రాలను టెక్నీషియన్ ప్రవీణ్ నాయక్ ద్వారా ఖమ్మం నేత్ర నిధికి అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు ఎస్‌కె అబ్దుల్ సలాం, ఎస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

మధిర: మిషన్ భగీరథ కార్యక్రమంలో పనిచేస్తున్న నిరుపేద కుటుంబాల వారికి ఆదివారం లంకా కొండయ్య ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక ఆజాద్ రోడ్డులో నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంకు ఆధ్వర్యంలో సేకరించిన దుస్తులను వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న మిషన్ భగీరథ కార్మికులకు కొండయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవసేవే మాధవ సేవ అని, ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు శ్యామ్, గోపి, కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

పెనుబల్లి: వీయంబంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988–89 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ స్నేహితుని కుటుంబానికి ఆదివారం ఆర్థిక సాయం చేశారు. మండలంలోని లంకపల్లికి చెందిన కుంభగిరి దాసు (51) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి పూర్వ విద్యార్థులు రూ.56 వేలను స్నేహితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టి.సత్యనారాయణ, నాగేశ్వరరావు, చలమాల విఠల్‌రావు, డేవిడ్ మరీదు వాసు, పరిమి రాఘవకుమార్, మిద్దె స్వామి, యలమంచిలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



నోట్ పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేస్తున్న యూత్ సభ్యులు

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఆదివారం కారుణ్య సర్వీస్ సొసైటీ, దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేశారు. ప్రతి ఏటా కారుణ్య సొసైటీ, దాసరి పద్మ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పట్టుదలతో చదివి రాణించాలన్నారు. కార్యక్రమంలో కారుణ్య సొసైటీ కార్యదర్శి గొడుగునూరి బాలరెడ్డి, దాసరి పద్మ యువజన సమాఖ్య అధ్యక్షుడు గుమ్మా నరేష్, కార్యదర్శి తిగుళ్ల నరసింహారావు, దార సంతోష్ పాల్గొన్నారు.

నాసిరకంగా రోడ్డు నిర్మాణం

- నాణ్యత లోపంతో దెబ్బతింటున్న రోడ్డు
- చౌడు మట్టితో సైడ్‌బర్మ్స్ నింపటంతో జారిపోతున్న మట్టి
- కొద్దిపాటి వర్షానికే రోడ్డుపై నిలుస్తున్న నీరు
- ప్రమాదకరంగా తల్లాడ–మంగాపురం గ్రామాల మధ్య పీఆర్ రోడ్డు



రోడ్డుకు ఓ పక్కన చౌడు మట్టి నింపడంతో బురదమయంగా ఉన్న రోడ్డు



ఆరునెలలకే దెబ్బతిన్న మంగాపురం పీఆర్ రోడ్డు



తల్లాడ ఎదుళ్ల చెరువు కట్ట వద్ద దెబ్బతిన్న బీటీ లేయర్

తల్లాడ: నాణ్యతకు తిలోదకాలిచ్చి నాసిరకంగా రోడ్డు నిర్మాణం చేపట్టడంతో వేసిన ఆరునెలలకే ఆ రోడ్డు పాడైపోతుంది. రోడ్డు దెబ్బతిని ప్రమాదకరంగా తయారైంది. తల్లాడ–మంగాపురం గ్రామాల మధ్య పీఆర్ రోడ్డు గత అసెంబ్లీ ఎన్నికలకంటే ముందు మంజూరైంది. రూ.2 కోట్ల వ్యయంతో ఈ పనులు చేపట్టారు. ఎన్నికల అనంతరం ఈ రోడ్డు నిర్మాణం జరిగింది. తల్లాడ–మంగాపురం గ్రామాల మధ్య సుమారు రెండున్నర కిలోమీటర్ల పొడవు రోడ్డు నిర్మించారు. తల్లాడ ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి మంగాపురం గ్రామం వరకు ఈ రోడ్డు వేశారు.

అక్కడక్కడా పగుళ్లు..

గత డిసెంబరులో బీటీ లేయర్లు వేయగా ఆర్నెల్లకే అక్కడక్కడా బీటీ పగుళ్లిచ్చింది. రోడ్డుకు ఓ పక్కన మట్టి పోసి మరో పక్క వదిలేశారు. దీంతో రోడ్డు కొద్దిపాటి వర్షానికే కోతకు గురవుతుంది. మరో పక్క చౌడు మట్టి పోయటంతో రోడ్డు దిగబడి పోతుంది. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. మట్టి పోయడంతో జారిపోతుంది. కొద్దిపాటి వర్షానికే రోడ్డుపై నీరు నిలిచి అధ్వానంగా తయారైంది. తల్లాడ ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి పల్లె ప్రకృతి వనాలు ఒకవైపు మరోవైపు ఎదుళ్ల చెరువు ఉంది. చెరువు వైపు రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా తయారైంది. ఏ మాత్రం ఏమరుపాటుగా వెళ్లినా ఈ రోడ్డులో వాహనాలు స్లిప్ అయి కింద పడే ప్రమాదం పొంచి ఉంది. వాహనాలు స్లిప్ అయి చెరువులోకి దూసుకెళ్లే అవకాశం ప్రమాదం పొంచి ఉంది.

స్పందించని అధికారులు..

ఇప్పటికైనా రోడ్డును ఉన్నతాధికారులు పరిశీలించి పటిష్ట పరచాలని రెండు గ్రామాల రైతులు కోరుతున్నారు. ఈ విషయమై పీఆర్ ఏఈ అశోక్‌ను ప్రశ్నించగా నాణ్యతగానే రోడ్డు నిర్మాణం జరిగిందని, రోడ్డు కోతకు గురైన విషయం తనకు తెలియదని, దాన్ని పరిశీలిస్తానని తెలిపారు. రోడ్డుకు రెండు వైపులా మట్టి నింపాల్సి ఉందని, మొరం దొరకక మట్టితో నింపుతున్నట్లు తెలిపారు.

ఘనంగా వేంకటేశ్వర, సీతారామ కల్యాణం



అద్భుతశాంతం మహాసంప్రోక్షణ

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి శ్రీకోదండ రామాలయం స్వర్ణోత్సవాల సందర్భంగా ఆదివారం శ్రీవేంకటేశ్వర, శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలోనూ, యాగశాలలో అర్చకులు గోవర్ధనం ఆంజనేయస్వామి పర్యవేక్షణలో 13 మంది రిత్వికులతో అద్భుత శాంతి మహాసంప్రోక్షణ, హోమపూజలు, హనుమాన్ చాలీసా, చతుర్వేత పారాయణలు నిర్వహించారు. దీపోత్సవం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సత్యనారాయణ, అనుమోలు సురేష్‌కుమార్, తోట రమేష్‌బాబు, చలసాని సాంబశివరావు, కొత్తూరు ఉమామహేశ్వరరావు, గుండు ఉమా, కోరుకొండ వెంకటేశ్వరరావు, గుడిమెట్ల గాంధీ, రాజేష్, గంగిశెట్టి గంధార్ జగదీష్, సురేష్, వినయ్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఈ బడిలో చదివేదెట్టా..

వర్షపు నీటికి చెరువును తలపిస్తున్న పాఠశాల ప్రాంగణం



వర్షపు నీటితో నిండిన పుల్లయ్యబంజరులోని ప్రభుత్వ స్కూల్

కల్లూరురూరల్: కురుస్తున్న వర్షాలకు కల్లూరు మండలంలోని పుల్లయ్యబంజరులో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పూర్తిగా వర్షంపు నీటితో నిండిపోయింది. ఆదివారం కురిసిన భారీ వర్షానికి పుల్లయ్య బంజరు ప్రభుత్వ పాఠశాల ఆవరణ నీటితో నిండిపోయి తరగతి గదుల్లోకి నీరు చేరింది. గత 20 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ పాఠశాలలో ఒకటో తరగతి నుంచి ఎడో తరగతి వరకు బోధిస్తున్నారు. నలువైపులా ఎత్తుగా ఉండడంతో దిగువన ఉన్న పాఠశాల ప్రాంగణమంతా నీరు బయటకు వెళ్లే మార్గం లేక అడుగులోతున నిలిచిపోయింది. ఈ వర్షాకాలంలో పాఠశాల నిర్వహించాలంటే స్కూల్ ఆవరణలో మట్టిపోసి నీరు నిలిచిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.

వర్షంతో కూలిన రేకులషెడ్డు



కిష్టాపురంలో కూలిన రేకుల షెడ్డు

సత్తుపల్లిరూరల్: మండలంలో ఆదివారం తెల్లవారుజాము నుంచి 10 గంటల వరకు భారీ వర్షం కురిసింది. సాయంత్రం వరకు వాతావరణం చల్లబడి ఉంది. ఈ వర్షంతో మండలంలోకి కిష్టాపురం గ్రామానికి చెందిన వేముల రామారావుకు చెందిన రేకులషెడ్డు కుప్పకూలిపోయింది. దీంతో ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవటంతో ప్రాణాపాయం తప్పింది. దీంతో రూ.లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు వేముల రామారావు తెలిపారు.

బొగ్గు ఉత్పత్తికి ఆటకం..

ఆదివారం కురిసిన వర్షంతో సత్తుపల్లి జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీలలో బొగ్గు ఉత్పత్తికి ఆటకం ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో 25,000 టన్నుల బొగ్గు ఉత్పత్తికి, కిష్టారం ఓసీలో 5వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి, 50వేల టన్నుల మట్టి తొలగింపు పనులకు అంతరాయం ఏర్పడినట్లు ఓసీ పీఓలు ప్రహ్లాద్, నర్సింహారావులు తెలిపారు.

వృద్ధురాలికి ఎమ్మెల్యే నివాళి

కారేపల్లి: మండలంలోని విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు వడ్డె తులిశమ్మ సంస్మరణ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ హాజరై, ఆమె చిత్ర పటానికి ఆదివారం నివాళులు అర్పించారు. మాజీ ఆత్మక మిటీ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ ముత్యాల సత్యనారాయణ స్వయాన అత్తగారైన తులిశమ్మ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ..

తులిసమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, ముత్యాల వెంకటప్పారావు, మాజీ జెడ్పీటీసీ దేవ్లానాయక్, ఎండీ యాకూబ్ అలీ, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి టోనీవీరప్రతాప్, తోటకూరి రాంబాబు, న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, వడ్డె అనంతయ్య, మేదరి రాజా, ఎస్‌ఐ రాజారాం, సింగరేణి ఎంపీపీ శకుంతల, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త రమణ, వైఎస్ ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంపీటీసీ అజయ్‌బాబు, సీపీఎం మండల కార్యదర్శి నరేంద్ర, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు ఎమ్మెల్యే రాగమయి..

సత్తుపల్లి: బెంగుళూరులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సత్తుపల్లి యువకుడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆముదాల ప్రకాష్(22) మృతదేహానికి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి నివాళులర్పించారు. ఆదివారం బెంగుళూరు నుంచి సత్తుపల్లిలోని జవహర్‌నగర్‌లో గల నివాసానికి చేరుకున్న ప్రకాష్ మృతదేహాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలు సందర్శించి నివాళులర్పించారు. ప్రకాష్ మృతదేహంపై కుటుంబ సభ్యులు పడి రోదిస్తుండటంతో వారిని ఓదార్చటం ఎవరితరం కాలేదు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

పాయం రాములమ్మకు నివాళి..

వైరా: పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి పాయం రాములమ్మ ఇటీవల మృతి చెందగా ఆదివారం ఆమె దశదిన కర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా వైరాకు చెందిన కాంగ్రెస్ నాయకులు కట్ల సంతోష్,, శకినాల ప్రశాంత్ నాయుడు, ఉల్లి కృష్ణమోహన్, తదితరులు రాములమ్మ మృత దేహం వద్ద నివాళులు అర్పించారు. పాయం వెంకటేశ్వర్లును మర్యాద పూర్వకంగా కలిశారు.

రహదారి అధ్వానం



అధ్వానంగా తయారైన వేంసూరు పెద్దగుట్ట రహదారి

వేంసూరు: మండల కేంద్రంలోని పెద్దగుట్టకు వెళ్లే రహదారి అక్రమమట్టి తోలకాల టిప్పర్లతో ఛిద్రమవుతుంది. పెద్దగుట్ట, సమీప ప్రాంతాల్లో అనుమతులకు మించి నిత్యం మట్టి రవాణా టిప్పర్లు తిరగడంతో ఈ రహదారి అధ్వానంగా, బురదమయంగా మారింది. ఇదే రహదారులో రైతులు నిత్యం రాత్రి పగలు తేడా లేకుండా పంట పొలలకు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రహదారిలో మట్టి టిప్పర్లతో రాకపోకలతో ఆధ్వానంగా మారటం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల పంటపొలాల్లోకి వెళ్లేందుకు ఉపయోగంగా నిర్మించిన ఈ రహదారిపై మట్టి అక్రమ తోలకాలతో పాడై రైతులు పొల్లాల్లోకి వెళ్లే పరిస్థితి లేకుండా పోతుందని, ఇప్పటికైన అధికారులు స్పందించి మట్టి అక్రమ రవాణ చేస్తున్న టిప్పర్లను అడ్డుకోని రైతుల పంటపొలాలకు వెళ్లే దారిని కాపాడాలని కోరుతున్నారు.

సీపీఎం రాజకీయ శిక్షణా తరగతులు



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న మురళి

మధిర: సీపీఎం మధిర మండల, పట్టణ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారం మధిర బోడెపుడి భవన్‌లో ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు జరగనున్న ఈ శిక్షణా తరగతుల్లో భాగంగా మొదటి రోజు పార్టీ జెండాను సీఐటీయూ పట్టణ కన్వీనర్ పడకంటి మురళి జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం వర్ధమాన రాజకీయాల గురించి సుబ్బారావు, మతోన్మాదం గురించి రవి బోధించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శీలం నరసింహారావు, తేలప్రోలు రాధాకృష్ణ, అనుమోలు భాస్కరరావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

యోగా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



యోగా శిక్షణా సర్టిఫికెట్లతో విద్యార్థులు

పెనుబల్లి: ఆదియోగి పరమేశ్వర యోగా ఫౌండేషన్ అసోషియేషన్ అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అన్ని జిల్లాల యోగా శిక్షకులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు స్టేట్ లెవల్ కాంపిటేషన్ నిర్వహించారు. మండలంలో యోగా మాస్టర్ రామకృష్ణ చేస్తున్న కార్యక్రమాలకు గాను ఆయనను ప్రశంసా పత్రం, శాలువాలతో ఘనంగా సన్మానించారు. రామకృష్ణ గ్రామాల్లో ఉచితంగా యోగ శిక్షణ తరగతులు నిర్వహించడం, యోగా థెరిపీ ద్వారా అనారోగ్య సమస్యలు తగ్గటం జరుగుతుందన్నారు. యోగా కాంపిటేషన్‌లో వియంబంజర్‌కు చెందిన యోగా విద్యార్థులు అబ్బాస్, అక్షయలు గోల్డ్ మెడల్ సాధించగా, చింత కింద దార్మిళ, కల్యాణిలు సిల్వర్ మెడల్ సాధించారు. ఈ కార్యక్రమంలో యోగా చార్యులు సిద్ది రాములు, రవికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



ఏన్కూరు: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



తల్లాడ: రింగ్‌రోడ్ సెంటర్‌లో..

ఏన్కూరు: రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఏక కాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరావు, స్వర్ణ నరేందర్, భూక్యలాలు, మేడ ధర్మారావు, లచ్చిరాంనాయక్, మాలోత్ నర్సింహరావు, గాలీబ్, ఆది వెంకటేశ్వర్లు, సాయిలు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి/తల్లాడ/ఎర్రుపాలెం: కారేపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, తల్లాడ మండలంలోని రింగ్ సెంటర్‌లో, ఎర్రుపాలెం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి చిత్రపటాలతో పాటు ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రప్రకాశ్, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్, ఎస్‌కే షంషుద్దీన్, చాంద్‌పాషా, భూక్యా బాలు నాయక్, కల్యాణ్ నాయక్, తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఎర్రి క్రిష్టారావు, దగ్గుల రఘుపతిరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, డి.వీరారెడ్డి, నరసింహారావు, కృష్ణ, వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, పిచ్చయ్య, ప్రసాద్, జోసఫ్, కాంతారావు, రోశయ్య, కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల రుణమాఫీపై హర్షం



మధిర: సంబురాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మధిర: రైతు రుణమాఫీపై రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మిరియాల రమణగుప్తా మాట్లాడుతూ.. రైతు డిక్లరేషన్ సభలో ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ చెప్పినట్లు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో మంత్రివర్గం రైతు రుణమాఫీకి ఆమోదం తెలిపిందన్నారు. గత ప్రభుత్వం రూ.28 వేల కోట్లు రెండు దఫాల్లో చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేసేందుకు ప్రణాళిక రూపొందించడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మల్లాది వాసు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, దారా బాలరాజు, అద్దంకి రవికుమార్, దుంపా వెంకటేశ్వరరెడ్డి, దేవిశెట్టి రంగారావు, పారుపల్లి విజయ్ కుమార్, రంగా శ్రీనివాసరావు, పత్తేపురపు సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ సౌకర్యం కల్పించాలి



ఎమ్మెల్యే రాగమయికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కల్లూరురూరల్: కల్లూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని కళాశాల డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు పసుమర్తి చందర్‌రావు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావులు ఎమ్మెల్యే మట్టా రాగమయికి వినతిపత్రం అందించారు. ఆదివారం కళాశాల సిబ్బంది, లెక్చరర్లు ప్రిన్సిపాల్‌తో పాటు సీడీసీ సభ్యుడు పసుమర్తి చందర్‌రావులు ఎమ్మెల్యేని కలిసి కళాశాల సమస్యల గురించి వివరించారు. కళాశాలకు అనుబంధంగా హాస్టల్ ఏర్పాటు చేసినట్లయితే విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుందని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆకాంక్ష మేరకు కల్లూరు ప్రభుత్వ కళాశాలకు హాస్టల్ సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తమ్మల నాగేశ్వరరావు సహకారంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ధరలు సవరించాలి



మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరా: ఆరుగాలం శ్రమించే రైతన్నల కోసం రైతులు పండించిన పంటలకు కేంద్ర ప్రభుత్వం అరకొరగా పెంచిన మద్దతు ధరలను సవరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో జరిగిన స్టడీ సర్కిల్‌లో రాంబాబు మాట్లాడారు. కేంద్రం 14 పంటలకు పెంచిన మద్దతు ధర కంటి తుడుపు చర్యగా అభివర్ణించారు. మద్దతు ధర నిర్ణయించేసమయంలో అభిజిత్ సేన్ కమిటీ సూచించిన సూచనలు పాటించ లేదన్నారు. భూమి విలువ, కౌలు ధర, కూలీల వేతనం, తదితర వాస్తవిక వ్యయాలను దృష్టిలో పెట్టుకుని అదనంగా 50 శాతం లెక్కగట్టి స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం మద్దతు ధర ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట నాగేశ్వరరావు, బొంతు సమత, కోట ప్రేమ్‌కుమార్, పుప్పాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు జలాభిషేకం



ముత్యాలమ్మకు జలాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

తల్లాడ: వర్షాలు కురవాలనీ, పంటలు సమృద్ధిగా పండాలనీ వేడుకుంటూ తల్లాడలో ఆదివారం ముత్యాలమ్మ తల్లికి, బొడ్రాయికి జలాభిషేకం చేశారు. ముత్యాలమ్మ కమిటీ ఆధ్వర్యంలో జలబిందెల నిండా నీళ్లు తీసుకొని డప్పు వాయిద్యాలతో గ్రామస్తులు ముత్యాలమ్మ గుడి వద్దకు వెళ్లి జలాభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు కంచెల సతీష్ శర్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ హైడ్రోజియాలజిస్ట్ పోస్టుకు ఎంపిక



వెంకటేశ్వర్లు

వైరారూరల్: గత రెండు రోజులు క్రితం టీఎస్‌పీఎస్సీ విడుదల చేసిన అసిస్టెంట్ హైడ్రో జియాలజిస్ట్ పరీక్ష ఫలితాల్లో వైరా మండలం గరికపాడు గ్రామానికి చెందిన తేళ్లూరి వెంకటేశ్వర్లు ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉద్యోగం సాధించాడు. వెంకటేశ్వర్లు తల్లిదండ్రులు దినసరి కూలీలు కావడంతో తమ కుమారుడు ప్రభుత్వ కొలువు సాధించిన నేపథ్యాన కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు మండల స్థాయి క్రీడలకు ఎంపిక

కల్లూరురూరల్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో కల్లూరు మండలస్థాయి క్రీడా పోటీలకు పాఠశాలలను ఈ నెల 24న ఎంపిక చేయనున్నట్లు ఎంఈఓ దామోదర్ ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

శ్యాం ప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివి



మధిరరూరల్: నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు

మధిరరూరల్/కల్లూరురూరల్: దేశ సమగ్రత కోసం నిరంతరం పరితపించిన మహోన్నత వ్యక్తి శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు కొనియాడారు. మధిరలోని బీజేపీ కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి నిర్వహించారు. కల్లూరు మండలంలోని పుల్లయ్యబంజరు గ్రామంలో కల్లూరు మండల బీజేపీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న తాండ్ర వినోద్‌రావు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని కోరారు. లోకవరం గ్రామానికి చెందిన కోలా నర్సింహారావు అనే కార్యకర్త మిషన్ భగీరథలో పనిచేస్తూ ఇటీవల ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తాండ్ర వినోద్‌రావు లోకారం వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కల్లూరు మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి గుండెపునేని అనిల్‌కుమార్, బీసీమోర్చా అధ్యక్షుడు పసుపులేటి సుబ్బారావు, నాయకులు సాంబశివరావు, రమేష్, చంద్రోశేఖర్ రెడ్డి, సోమేశ్వరరావు, నరసింహారావు, నాగేంద్ర బాబు, రాము, రవీంద్ర, కాశీరావు, బుర్రి వెంకట్రామయ్య, కురివెళ్ల కృష్ణమాచారి, వంగల శ్రీను తదితరులు పాల్గొన్నారు.